17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
15 సోమవారం, జులై 2024 పేజీలు: 08

# కర్ణాటక జట్టు 1... ఆంధ్ర జట్టు3 స్కోర్‌తో విజయం

### బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ శ్రీవిద్య



పులివెందుల రురల్, మేజర్ న్యూస్ : పులివెందులలో జరుగుతున్న జూనియర్ బాలురు, బాలికల సౌత్‌జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ 24హాకీ విభాగంలో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక జట్లు తలపడగా ఆంధ్రప్ర దేశ్ బాలికలు కర్ణాటకబాలికలపై 3 స్కోర్‌తో ఘనవిజయాన్ని సాధించారు. కర్ణాటకజుట్టు 1తో సరిపెట్టుకొని వెన్ను తిరిగారు. దీంతో కర్ణాటక జుట్టును ఆంధ్ర జట్టు దు మ్ము రేపింది. అనంతరం రెండో మ్యాచ్ బాలుర మ్యాచ్ కర్ణాట క, తెలంగాణ జట్లు తలపడ్డాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మధ్య జరిగిన హోరా హోరి మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్లో విజ యం సాధించిన బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ శ్రీవిద్యను ఎంపిక చేశారు.

# హత్యరాల మాతమ్మ దర్శించుకున్న చమర్తి

### అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

### రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : హత్యారాల మాతమ్మ తల్లిని గ్రామస్తుల ఆహ్వానం మేరకు టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు దర్శించుకున్నారు. రాజంపేట మండలం హత్యరాల అరుంధతివాడ గ్రామం నందు పర్యటిస్తూ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న మాతమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతర నిర్వాహకులు చమర్తి జగన్ మోహన్ రాజు గారిని దుశ్యాలతో సత్కరించి, గజమాలతో సన్మానించారు.గ్రామంలో పర్యటించిన ఆయన దృష్టికి గ్రామ ప్రజలు పలు సమస్యలు విన్నవించగా త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన ఆయనకి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున దారి పొడవున పూల స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యని ర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ అధ్యక్షులు 4లో




**మాట్లాడితే అట్రాసిటీ కేసులు..**

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ..**

**ప్రభుత్వానికి టోకరా కొడుతున్న కేటుగాళ్ల..**

**నకిలీ గాళ్ళ బాధితులు భారీగానే..**

**దర్యాప్తు చేయాలంటున్న ప్రజలు..**

మదనపల్లె, మేజర్‌న్యూస్ : సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో పాటు, మోసాలు సైతం అదే రీతిలు పెరిగిపోతూ సమాజానికి సవాలుగా మారుతున్నాయి. అదే తరహాలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు తయారు చేసుకుని ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిస్తూ లబ్ది పొందుతున్నారు కొందరు కేటుగాళ్లు.దీనిపై అధికారులు పర్యవేక్షణ పూర్తిగా కొరవడడం వారికి ఓ వరంలా మారి అడ్డు అదుపు లేకపోతోంది. మదనపల్లి డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు చాపకింద నీరులా పుట్టుకొస్తున్నాయి. కొందరు తాము పూర్వం నుండి ఒక కులానికి చెందిన వారైతే, ప్రస్తుతం కుల దృవీకరణ పత్రంలో మరో కులానికి చెందిన వారిగా మార్చుకుంటున్నారు. తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు పొందడంతో పాటు, ప్రభుత్వాలను సులభంగా మోసం చేస్తున్నారు. గతంలో మాదిరిగా ధ్రువీకరణ పత్రాల జారీలో రెవిన్యూ శాఖ వారు నిఘా ఉంచకపోవడం ఓ కారణంగా తెలుస్తోంది. మరి కొందరు తప్పుడు కులధ్రువీకరణ పత్రాలతో సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.బ్లాక్ మెయిలింగ్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇటువంటి తప్పుడు కులధ్రువీకరణ పత్రాలు అనేకం పుట్టుకొస్తున్నాయి. రెవెన్యూ శాఖ అధికారులు విచారణ సరిగా లేకపోవడాన్ని అవకాశంగా తీసుకొని కొందరు కేటుగాళ్లు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. పోలీస్ శాఖతో రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించాలని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇలా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు రూపొందించడం ద్వారా సమాజానికి తీరని నష్టం చేకూరే అవకాశం ఉందన్నారు.పోటీ పరీక్షలు, రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉద్యోగాలలో అసలైన అభ్యర్థులు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదు. ఒక కుల ధ్రువీకరణ పత్రం మంజూరు కావాలంటే వీఆర్వో, ఆర్.ఐ, తహసిల్దార్ సదరు వ్యక్తి ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం జారీ చేస్తారు. కొన్ని ప్రాంతాలలో అధికారులను మభ్య పెట్టి తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలను పొందుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ,పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల ప్రభావాన్ని తగ్గించాలన్నారు.లేనిపక్షంలో మరిన్ని తలనొప్పులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు,విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మిగతా 4 లో

# పారిశుద్ధ్యం పై దృష్టి

**రామునికి తగ్గ లక్ష్మణుడు రాహుల్ రెడ్డి**

**మున్సిపల్ అధికారులను పరుగులు పెట్టిస్తున్న బాబి**

**వేకువజామునే వార్డులలో సుడిగాలి పర్యటన**

**త్రాగునీరు వీధి దీపాలు సమస్య లేకుండా చూడాలి**

**దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**జవాబుదారితనంగా సచివాలయాలు పనిచేయాలి**



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంలో రాయచోటిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలనే నినాదంతో ముందుకు దూసుకుని పోతున్నారు మంత్రి సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి (బాబీ). మున్సిపాలిటి పరిధిలోని 34 వార్డులలో మున్సిపల్ అధికారులను వెంటపెట్టుకుని సుడిగాలి పర్యటన చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్మూలనకు మున్సిపల్ 4లో

# మిషనరీ ఆస్తులపై రియల్ టర్ల కన్ను

### మిషనరి ఆస్తులను పరిరక్షించాలని టిడిపి ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లకు వినతి

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ఎస్‌ఏఎల్‌సి మిషనరీ ఆస్తులపై గత కొన్ని సంవత్సరాలుగా రియల్ టర్ల కన్ను పడిందని వాటి నుండి కాపాడాలని రైల్వేకోడూరులోని క్రైస్తవులు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్నపాలు చేసుకుంటున్నారు. 2014 నుండి క్రైస్తవ ఆస్తులను ఏదో ఒక రూపంలో నకిలీ రిజిస్ట్రేషన్లు చూపించి కొట్టేయాలని ఉద్దేశంతో కొంతమంది పన్నాగం పన్నారని పట్టణంలో భారీగా ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా చర్చికి సమీపంలో ఉన్న మిషనరీ బంగ్లా పూర్తిస్థాయిలో పుల్లంపేట రిజిస్టర్ ఆఫీస్‌లో రెడ్ మార్కుతో ఉన్నదని కొంతమంది క్రైస్తవ ఆస్తులను కాపాడాలని సంఘ పెద్దలు తెలియజేశారు. అయితే సెంట్రల్ ఆఫీస్ నందు రెండు గ్రూపులు ఉండడంతో అసలైన ఆస్తుల వివరాలను తెలియజేయకుండానే పూర్తి స్థాయిలో ఎవరికి వారుగా యమునా తీరుగా మిషనరీ



ఆస్తులను అమ్మడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 2014 నుండి ఎప్పుడో ఆ ఆస్తులను కాజేయాలని ఉద్దేశంతో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకోగా వెంటనే వాటి జోలికి వెళ్లకుండా కొన్ని

# ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించేతత్వం పెరగాలి. : జెవివి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం పెరగాలని జేవివి నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్‌లోని జెవివి కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక ప్రొద్దుటూరు పట్టణ వార్షిక ప్లీనం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర జేవివి నాయకులు రఘునాథ రెడ్డి, వ్యవస్థాపక నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 36 సంవత్సరం సైన్స్ ఉద్యమంలో ప్రొద్దుటూరుకు ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు. విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక పరిధిని పెంచుకొని ప్రపంచంలో ఎక్కడ బాధ ఉందో ఎక్కడ అన్యాయం ఉందో దానిని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎక్కడ మానవ హక్కులకు భంగం కలిగినా ప్రశ్నించేతత్వం ప్రస్తుతం లేదని అన్నారు. భిన్న సాంప్రదాయలను, ప్రజాస్వామ్యాన్ని సహించలేని స్థితి ఉందని అన్నారు. స్వేచ్ఛకు భంగం కలుగుతోందన్నారు. సమాజంలో మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లకు స్వేచ్ఛ, ప్రజలకు చదువులు, ఆరోగ్యం ఉచితంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గత ఏడాది కాలంలో జన విజ్ఞాన వేదిక చేపట్టిన కార్యక్రమ వివరాల కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి ఎన్. సునీత ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో జేవివి ప్రొద్దుటూరు కమిటీ అధ్య క్షుడు డాక్టర్ శివారెడ్డి, నాయకులు డాక్టర్ తవ్వాసురేష్, శ్రీరాములు, రాజేష్, జి.టి. ఈశ్వరయ్య, అల్లాబకస్, ప్రదీప్, రాజశేఖర్, ప్రకాష్, సుందర్, హేమలత, మధుసుదన్, ప్రకాశ్, శివనాద్, కళ్యాణి, కోఆర్డినేటర్లుగా బేబీహాసిని, కె.వి. భరత్,తేజ,ఈశ్వర్,తేజస్విని, రషా, పి.అక్షయ,యోచిత,అభినయ్ పాల్గొన్నారు.

# పట్టణంలో కొలువు తీరిన పీర్ల స్వాములు



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ జమ్మలమడుగు పట్టణంలోని ఆయా పీర్ల చావీడుల వద్ద మొహరం పండుగ సందర్భంగా నిర్వాహకులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీర్ల స్వాములను కొలువు తీర్చారు. ఈసందర్భంగా పట్టణంలోని ప్రజలు,భక్తులు కుల మతాలకతీతంగా పీర్ల స్వాములకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మొహరం నెల ప్రారంభమైనప్పటి నుంచి 5వ రోజు శుక్రవారం రాత్రి పీర్ల స్వాములకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీర్ల చావిడిలలో హజరత్ ఇమామ్ ఖాసిం, మౌలాలి స్వామి, బాదుల్లాస్వామి, చిన్న ఇమామ్ ఖాసిం, ఇమామ్ హుస్సేన్, సేక్షావలి షాషావలి స్వాముల పీర్ల స్వాములను కొలువుతీర్చినట్లు తెలిపారు. ఈమేరకుపట్టణంలోని కోటావీధి చావిడిలో, నూర్ మసీదు వద్ద, పోస్టాఫీస్ వద్ద పీర్ల సావిడిలో, గూడు మస్తాన్ వలి దర్గా వద్ద పీర్లసావిడిలో, దిడ్డీ వీధి పీర్ల సావిడిలో, మిఠాయిగిరి వీధి పీర్లసావిడి లో, నిర్వాహకులు పీర్ల స్వాము లను కొలువు తీర్చినట్లు తెలిపారు. మొహరం పండుగ 7వ రోజు అనగా ఆదివారం మధ్యాహ్నం పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద గల పీర్ల సావిడి వద్ద నిర్వాహకులు దర్బాన్ జిలాన్ భాష భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి 10 గంటలకు పీర్ల స్వాములను గుర్రంపై భక్తులు ఎత్తుకొని పట్టణంలోని పురవీధులలో సవారి నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈనెల 17వ తేదీ మొహరం పండుగ 10వ రోజు పట్టణంలోని అన్ని పీర్ల సావిడిలలో కొలువు తీరిన పీర్ల స్వాములను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించి మక్కా యాత్రకు (పెన్నా నదికి) తీసుకువెళ్లి మొహరం పండుగ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కులమతాలకు అతీతంగా భక్తులు ప్రజలు వీర్ల స్వాముల వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థన నిర్వహించి స్వాముల వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దర్బార్ జిలాని భాష, కలాం భాష, లాలు, బాబాబుడెన్‌సాహెబ్, ఆజం, మస్తాన్, మునాఫ్, బషీర్ పాల్గొన్నారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు కారు సుందరేష్ (31) వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్య క్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,టౌన్ సెక్రటరీ నరేంద్రకుమార్, శ్రీకాంత్, అహమ్మద్ హుస్సేన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చాలి

### టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జింకా శ్రీనివాసులు



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ : టిఎన్‌టియుసి అనుబంధ సంస్థ అయిన తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా సమావేశం టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జింకా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ భానుమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచార్యులు హాజరై వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. 143/32 జివో రద్దు, గ్రామ సచివాలయం ఏఎన్ఎంలు శిక్షణ పొందిన జిఎన్ఎంల అంశము, పారామెడికల్ సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ రద్దు లేదా సర్దుబాటు, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు, అన్ని క్యాడర్ల సమస్యల పరిష్కారాల గురించి విపులంగా చర్చించారు. అనంతరం తెలుగునాడు మెడికల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ కడప జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పెండ్లికట్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం.వేంకటేశ్వర్లు, కోశాధికారి, ఉపాధ్యక్షులు, ఉప కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలను ఎన్నుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బి.వి. నరసింహారెడ్డి, కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా రజియా సుల్తానా, ఉపాధ్యక్షులుగా ఖాదర్ భాషా, ఉపాధ్యక్షులు, ఉప కార్యదర్శులు, ఆర్గనై జింగ్ సెక్రటరీలను జిల్లా నుండి స్టేట్ విస్ ప్రెసిడెంట్‌గా భాస్కర్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### ఐదుగురు అరెస్ట్ : 13500 నగదు సీజ్



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : పేకాట వస్తావరంపై దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు తాలూకా సిఐ శేఖర్ తెలిపారు. మండలంలోని కోటవారిపల్లె తండాలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందింది అన్నారు. ఈమెరకు తనతో పాటు ఎస్ఐ రవికుమార్, సిబ్బంది వెళ్లి, కోటవారిపల్లి తండాలో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఐదుగురు జూదరులు పట్టుబడుగా మరి కొంతమంది పరారైనట్లు పేర్కొన్నారు. వీరి నుంచి రూ.13,500 నగదును స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చామన్నారు. విచారణ అనంతరం వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, జూదరులను అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

# విధులు లేకుండానే జీతాలు

### డిప్యూటేషన్‌పై బదిలీ



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తించకుండానే జీతాలు పొందుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వేం పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తూ.. అవినీతి ఆరోపణలపై పోరుమామిళ్లకు బదిలీపై వెళ్లినప్పటికీ, అధికారుల అండదండలతో తిరిగి వేంపల్లెకు వచ్చారన్నారు. అయితే ఎటువంటి విధులు లేకుండానే నెల నెల జీతం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఇద్దరు బిల్ కలెక్టర్‌ల దుస్థితి కూడా కొనసాగుతుందన్నారు. ఆ రికార్డు అసిస్టెంట్ 2020 నుంచి 2022 వరకు చేసిన అవినీతి అక్రమాలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. విచారణకు వచ్చే అధికారులకు ఆ ఆధారాలు చూపిస్తామన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి, అవినీతికి పాల్పడే ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మ, ప్రసాద్ రెడ్డి, సునీల్, చరణ్ పాల్గొన్నారు.

# 350 మందికి ఉచితవైద్య పరీక్షలు

### 24మంది కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక



సుండుపల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని పెదినేనికాలువ పంచాయతి సత్రం సమీపంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం వెంకట లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడప నగరంలోని వివిధ ఆసుపత్రులకు చెందిన ఎనిమిది మంది వైద్యులు వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిచ్చారు. బి పి, షుగర్ వ్యాధులు, నరాల వ్యాధులకు పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరంలో పలువురికి కంటి పరీక్షలు చేసి 24మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని కడపకు తీసుకువెళ్ళి ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన వారందరికీ నిర్వహకులు భోజన వసతులు కల్పించారు.

# కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మెజర్‌న్యూస్ : కారు బుల్లెట్ బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నారు. మదనపల్లె మండలంలో శనివారం రాత్రి జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గంలోని చౌడేపల్లికి చెందిన ఆదర్శ సాయి (21), అతని స్నేహితుడు గురప్ప(21) బైకులో అంగళ్ళు వైపు నుంచి చౌడేపల్లికి వెళుతుండగా, మార్గమధ్యంలోని మదనపల్లి మండ లం, బసిన కొండలోని నిమ్మనపల్లె సర్కిల్ బైపాస్‌రోడ్డులో కారు వేగంగా వచ్చి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని స్థానికులు ఆటోలో వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించారు. గాయపడ్డ యువకుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రియాకు వెళ్లాలని సూచించారు. అయితే వారికి అటెండర్లు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో ప్రస్తుతం జిల్లా ఆస్పత్రి లోనే చికిత్స పొందుతున్నారు. ఘటనపై మదనపల్లె తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పరిసరాలు పరిశుభ్రతతోనే అంటువ్యాధులు దూరం



కలికిరి మేజర్ న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అంటు వ్యాధుల కు దూరంగా ఉండవచ్చునని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. ఆదివారం పత్తేగడ, మర్రికుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో పరిసరాలు, మురుగునీటి కాలువలు పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించారు. మురుగు నీటి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేసి దోమలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని గ్రామాల్లో సంబంధిత సర్పంచుల సహకారంతో పరిసరాలు, మురుగునీటి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఫ్రైడే డ్రైడేగా పాటించాలని, దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డి రామ్, మేడికుర్తి పీహెచ్ డాక్టర్ చిన్న రెడ్డప్ప, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జై భీమ్ బహుజన సంఘం డిమాండ్



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లె మండలం మంగంపేట లో జై భీమ్ బహుజన సంఘం వర్కింగ్ సెక్రటరీ మడగలం చిన్న, జై భీమ్ బహు జన సంఘం సభ్యులు మద్దూరి సునీల్ కుమార్, పారి ఎల్లయ్య మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం పెన్నపేరూరులో జరిగిన దారుణ మైన సంఘటన గూర్చి మాట్లాడుతూ ఉదయం నుంచి తిండి నీళ్లు లేక అలసి పోయి అరుగు మీద కూర్చుంటే లేదా అరుగు మీద పడుకుంటే దాడి చేస్తారా ఇంత దారుణ సంఘటన ఎక్కడైనా జరుగుతుందా ఎన్ని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలు ఉన్న ఈ అహంకార అగ్రవర్ణాలు ఎలా అక్కడక్కడ పెట్రేగుతూనే ఉన్నాయి ఇకమీదట ఎక్కడైనా అలాంటి కులఅహంకార సంఘటనలు జరిగిన దళిత సంఘాలన్నీ ఏకమై చట్టపరంగా వారి అంతు చూస్తామని హెచ్చరించారు పెన్నపేరూరులో కదిరి ప్రభాకర్‌ని కులంపేరుతో దూషించి దుర్భాష లాడి దాడి చేసి అతనిపై మరుగుతున్న వంట నూనె పోసి తీవ్రంగా గాయ పరిచిన చిన్నప్పగారి గజ్జల వెంకట సుబ్బారెడ్డిని 24 గంటలలో అరెస్ట్ చేయకపోతే దళిత సంఘాలన్నీ ఏకమై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# 21న సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం

బి కొత్తకోట, మేజర్ న్యూస్ : రాయచోటి జిల్లా కేంద్రంలో జూలై 21న జరగనున్న సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేద్దామని, జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ శ్రేణులు ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు తెలిపారు.ఆదివారం బి.కొత్తకోటలో సీపీఐ తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జవహర్ భాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న రాయచోటి లో జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశానికి సీపీఐ రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జిల్లా సమగ్రాభివృద్ధిపై ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లా సమగ్రాభివృద్ధికి నోచుకోలేదన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైయ్యాయని వాటిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండు సంవత్సరాలు దాటు తున్న నేటికీ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.క్రిష్ణప్ప, సాంబశివ, తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యవర్గ మనోహర్ రెడ్డి,బషీర్‌ఖాన్, షమీవుల్లా, అంజనప్ప, సలీం భాష, వేణు గోపాల్ రెడ్డి, అష్రఫ్, రఘు, తంబయ్యశెట్టి, గంగులప్ప, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పట్ట పగలు వెలుగుతున్న వీధిదీపాలు

### వృధా అవుతున్న విద్యుత్తు



మైలవరం మేజర్ న్యూస్ మండల పరిధిలోని వద్దిరాల గ్రామ సచివాలయం ఎదురుగా పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయి. భవిష్యత్తు తరాల కోసం విద్యుత్‌ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారులు తీరు అందుకు విరుద్ధంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణ మండల కేంద్రమైన వద్దిరాలలో చిన్న వెంకన్న రోడ్డు నందు సచివాలయం కలదు. కొద్దిరోజులుగా పట్టపగలు కూడా వెలుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీక... నిత్యం ఏదో ఒక కాలనీ లో లైట్లు వెలుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న ఈ విషయంలో పంచాయతీ సెక్రెటరీ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోగా వారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల సిబ్బంది కూడా సరిగా పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వీధిదీపాలు పగలు కూడా వెలుగుతున్నడంతో ప్రజాధనం వృధవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలకు స్విచ్‌లు ఉన్నప్పటికీ పని చేయడం లేదు. మరికొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో 24 గంటల పాటు వీధిదీపాలు వెలుగుతూనే ఉన్నాయి. రాత్రింబవలు వెలుగుతున్నడంతో వీధిలైట్లు త్వరగా దెబ్బతినే అవకాశం ఉంది. వీధిలైట్లు త్వరగా దెబ్బ తినకుండా విద్యుత్ వృధా చేయకుండా వీధిదీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామ సెక్రటరీ పంచాయతీ అధికారి స్పందించి ప్రజల సొమ్మును కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈ విషయంపై మైలవరం మండల పత్రికా ప్రతినిధి వివరణ కోసం వద్దిరాల పంచాయతీ సెక్రెటరీకి పవన్‌కి పలుసార్లు ఫోన్ చేయగా స్పందించలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వృధా అవుతున్న విద్యుత్తు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై తాగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నజురుల్లాహషా దగ్గర కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం

### సి.ఎం.రమేష్ నాయుడు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక నజురుల్లాహషా దగ్గర కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఇస్లాంపుర వీధిలోని ముక్తియార్ కార్యాలయం నందు టిడిపి అధికార పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, వివిఎస్ ముక్తియార్, పలువురు మైనారిటీ నాయకులు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడుకు మైనార్టీ సమస్యలు తెలిపారు. రమేష్‌నాయుడు స్పం దిస్తూ నజురుల్లాహషా దగ్గర కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని, మస్జిద్ ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని చుట్టుపక్కల ఉన్న ముస్లింల వారికి శుద్ధి నీటిని అందించడం వల్ల మంచినీరు తాగడం వలన ఆరోగ్యకరంగా ఉంటారని మున్సిపాలిటీ మురికివాడల్లో అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని, పట్టణంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మునీర్, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్, స్వర్ణకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలూరు ఇలియాస్, డాక్టర్ గౌస్ మొహిద్దీన్, దాదాపీర్, నీలాపురం భాష, అలీఅక్బర్, అంజుమన్ కమిటి సభ్యులు నజురుల్లాషా కమిటీ సభ్యులు, మోడంపల్లి మస్జిద్ కమిటీ సభ్యులు, అమృత నగర్ ఈద్గా కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఐ రిషికేశవకు నివాళులు



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : బి.కొత్తకోట నగర పంచాయతీలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొలకలచెరువు సీఐగా పనిచేసిన రిషికేశవ (శివమణి) మూడవ వర్ధంతి సందర్భంగా సీఐ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు, అనాధలకు ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ఏఎస్ఐ బొజ్జి నాయక్, పోలీసులు, యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో దుబాయ్ చెట్ల తొలగింపు



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : దోమలు ఈగల అభివృద్ధికి కారణమవుతున్న దుబాయ్ చెట్లను అధికారులు తొలగిస్తున్నారు. ఆదివారం జమ్మలమడుగు స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువగా ఉన్న ఈ చెట్లను నరికేస్తున్నారు. దోమలు, ఈగలతో పాటు రకరకాల పురుగులకు నిలయం అవుతున్న ప్రమాదకర చెట్లను తొలగిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మొరగుడి, తాడపత్రి రోడ్డు, విద్యుత్ కార్యాలయం, సమీపంలో దుబాయ్ చెట్లను తొలగించారు.

# చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



వేంపల్లె మేజర్ న్యూస్: పుట్టుకతోనే అరుదైన వ్యాధితో ఇబ్బంది పడుతున్న చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం వేంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఫకీర్ పల్లి గ్రామంలో టిడిపి నాయకులు ఆ చిన్నారి కుటుంబానికి కొంత మొత్తాన్ని అందించారు. వివరాల్లోకి వెళితే ఆ గ్రామానికి చెందిన హనీఫా అనే మూగ మహిళకు ఓ పాప జన్మించింది. పుట్టుక తోనే అరుదైన వింత వ్యాధితో పాప జన్మించడంతో పెద్ద పెద్ద హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించాల్సిన, ఆర్థిక స్తోమత లేక తల్లి ఇబ్బందులు పడుతుండేది. దీంతో గ్రహించిన ఆ గ్రామ కొందరు టిడిపి కార్యకర్తలు టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వింత వ్యాధితో బాధ పడుతున్న ఆ చిన్నారి కుటుంబానికి అండగా నిలిచారు. ఆయనతో పాటు టిడిపి మైనార్టీ నాయకులు ఇలియాస్, అర్షద్ కూడా ఆర్థిక సాయం అందజేశారు. ఆ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఉక్కపోతతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్న నైపథ్యంలో మహమ్మద్ షబ్బీర్ సీలింగ్ ఫ్యాన్ ను వితరణ చేశారు. మహబూబ్ షరీఫ్, భాస్కర్, మాబువలి, లాడెన్, బాబా వలి పాల్గొన్నారు.

# సౌత్ జోన్ క్రికెట్ జట్టులో నందలూరు క్రీడాకారులు



నందలూరు మేజర్ న్యూస్ మండలానికి చెందిన ముగ్గురు క్రికెట్ క్రీడా కారులు పి.మారుతి శంకరాచారి, పి. జాఫర్ అలీ ఖాన్, ఎస్. ఆసిఫ్ హుస్సేన్ సౌత్ జోన్ క్రికెట్ జట్టుకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీ నుంచి 21వ తేదీ వరకు విశాఖ పట్నంలో మొదలవుతా యన్నారు. ఎంపికలో విశేష ప్రతిభ ఘనపరిచి ఈ పోటీలకు ఎంపికయ్యారు. గతంలో కూడా జిల్లా జట్టుకి ఎంపికై వారి ప్రతిభను చాటారు. మండలంలోని ముగ్గురు క్రీడాకారులు సౌత్‌జోన్ టీంకు ఎంపిక కావడంతో స్థానిక సీనియర్ క్రీడాకారులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి, రంజిత్, మున్నా, ముమ్మిడిశెట్టి సుధాకర్, పుత్తా శంకర్‌తో పాటు పలువురు అభినం దనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. త్వరలో జరిగే పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి భవిష్యత్తులో రంజి జట్టులో స్థానం సంపాదించాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

# హత్యరాల మాతమ్మ దర్శించుకున్న చమర్తి

మొదటి పేజీ తరువాయి



దగ్గు బాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్య క్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు, స్థానిక నాయకులు రోహిత్ నాయుడు,శివా నాయుడు, చంద్రశేఖర్, తాళ్లపాక శ్రీనివాసులు కాళ్లపాక సుబ్బరాయుడు పెం చలయ్య రవీంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తప్పుడు కులధ్రువీకరణ పత్రాలతో నయామోసం

మొదటి పేజీ తరువాయి

**మాట్లాడితే అట్రాసిటీ కేసులే**

ఎవరైనా ఈ నకిలీ కేటుగాళ్ల ధ్రువపత్రాల గురించి లేక వీరు చేసే తప్పుడు పందుల గురించి ప్రశ్నిస్తే చాలు వెంటనే అట్రాసిటీ కేసులు పెట్టేస్తూ ప్రజలను దోచుకు తింటున్నారు. అసలు తప్పుడు పనులు చేసి తప్పిం చుకునేందుకే ఇలా నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసుకుని బెదిరింపులకు దిగు తున్నారని, మదనపల్లిలో ఇలాంటి వ్యవహారాలు జోరుగా కొనసాగుతు న్నాయని, ఇప్పటికే అలాంటి నకిలీ గాళ్ళ బారినపడి అనేకమంది ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, ఆస్తులు కూడా పోగొట్టుకున్నారని, కావున అధికారులు ఈ నకిలీ ధ్రువీకరణ పత్రాలతో చలామణి అవుతున్న వ్యక్తులపై విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేయాలని, లేదంటే నకిలీ గాళ్ళ వల్ల అనేకమంది ఇబ్బందులు పడే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తున్నారు.

# దళితుని పై దాడి అమానుషం

**దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి**

**బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అరుగుపై కూ ర్చున్నందుకు కదిరి ప్రభాకర్ అనే దళితుడి పై కాలే నూనె పోసి చంపడానికి ప్రయత్నిం చిన వెంకట సుబ్బారెడ్డి పై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద వెంటనే అరెస్టు చేయాలి అని బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామానికి చెందిన కదిరి ప్రభాకర్ ను కడప రిమ్స్ హాస్పిటల్ నందు కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న ఆయన్ను సాయి లోకేష్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుడనే ఉద్దేశంతోనే కదిరి ప్రభాకర్ పై అగ్రకులస్తుడైన వెంకటసుబ్బారెడ్డి కుల దురహంకారంతో కులం పేరుతో దూషించి దాడి చేయడమే కాకుండా మరుగుతున్న వంట నూనెను తీసుకుని అతని ఒంటిపై పోసి హత్యాయత్నం చేసే ప్రయత్నం చేయడం చా లా దారుణమైన చర్య అని అన్నారు. దళితులపైన దాడులు జరుగుతున్న నేప థ్యంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో గ్రామాలలో అగ్రవర్ణా కులస్తులు కుల దురహంకారంతో దాడులు చేయడం కొనసాగుతోంది అన్నా రు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కదిరి ప్రభాకర్ అనే దళితుని పైన హత్యాయత్నం చేసిన వెంకటసుబ్బారెడ్డిపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు, సంఘటన జరిగిన మరుసటి రోజు ఉదయం కాలిన గాయాలతో ఉన్న కదిరి ప్రభాకర్ భార్య వెళ్లి వెంకట సుబ్బారెడ్డిని నా భర్తకు కాలిన గాయాలు ఉన్నాయి ఎందుకలా చేశావు అని అడగగా బండ బూతులు తిట్టి తన కుల దురహంకారమును వెంకట సుబ్బా రెడ్డి ప్రదర్శించడం జరిగిందన్నారు, కావున ఇటువంటి కుల దురహం కారు లను వెంటనే అరెస్టు చేసి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. కదిరి ప్రభా కర్ కుటుంబానికి బిజెపి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉండి వారికి న్యాయం జరిగేలా బాధితుడి పక్షానా వుంటామని భరోసా ఇవ్వడం జరిగినది.

# పారిశుద్ధ్యం పై దృష్టి

మొదటి పేజీ తరువాయి

అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలు సూచనలు, సలహాలు ఇస్తూ తన మార్కును ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా వార్డులలో మౌళిక సదుపాయాలైన త్రాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కమీషనర్ కు ఆదేశాలు ఇస్తూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. రాముడికి తగ్గ లక్ష్మణుడు లాగా రాహుల్ రెడ్డి నిరంతరం పట్టణాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పవచ్చును. అంతే కాకుండా పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, పాత గొల్లపల్లె, 9వ వార్డు నాటుకోళ్ల వీధిలో పలు సమస్యలను బాబి దృష్టికి అక్కడి ప్రజలు తీసుకొని రావడంతో వెంటనే కమీషనర్ వాసు బాబుకు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో నీటి ఇంటర్ కనెక్షన్ ను ఏర్పాటు చేసి నీరు ఇవ్వాలని అడుగగా వెంటనే బాబి నీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతే కాకుండా 9వ వార్డు నాటికోళ్ల వీధిలో బోరు మోటారు, ట్యాంకు అమర్చి తాగునీటిని అందివ్వాలని ప్రజలు కోరగా త్వరలో ట్యాంకు అమర్చి తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో 9వ వార్డు ప్రజలు బాబికి ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా ప్రకాష్ నగర్లో మురికినీటి కుంట వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సోషియల్ మీడియా ద్వారా మంత్రి రాముడు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మంత్రి స్పందించి రాహుల్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆదేశాలు మేరకు రాహుల్ రెడ్డి మున్సిపల్ అధికారులను వెంట పెట్టుకుని సదరు మురికి నీటికుంటను పరిశీలించారు. శాశ్విత పరిష్కార దిశగా 100 మీటర్లు కాలువ నిర్మించేందకు అంచనాలు తయారు చేసి కాలువ నిర్మాణాలను చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, రాహుల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇకపోతే బేతల్ కాలనీలో రోడ్డుకు అడ్డంగా కరెంటు స్థంభం ఉందని స్థానికులు తెలుపగా వెంటనే రాహుల్ రెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాన్ని మార్చాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

**లోతట్టు ప్రాంతాల్లో పర్యటన:**

మున్సిపల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన కొత్తపల్లె, దఫేదార్ వీధి, బుగ్గ ప్రాంతాల్లో పర్యటించి రానున్నది వర్షకాలం కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు రాహుల్ రెడ్డి. మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు ఇస్తున్నారు. ప్రతి వార్డులో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా డ్రైనేజి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. అంతే కాకుండా వెలగని వీధి దీపాలను గుర్తించి వెంటనే వెలిగించాలన్నారు. అంతేకాకుండా ప్యాచింగ్ రోడ్డు సమస్య ఉంటే వెంటనే పరి ష్కరించిలన్నారు. ఇకపోతే ముఖ్యమైనది తాగునీటి సమస్య. కొన్ని ప్రాంతాల్లో నీటి కుళాయిలు లేక చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీటి కుళాయిలు అమర్చి తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు.

**జవాబుదారితనంగా సచివాలయాలు పనిచేయాలి :**

అవసరాల నిమిత్తం సచివాలయాలకు వచ్చే ప్రజానీకానికి జవాబుదారి తనంగా సచివాలయ సిబ్బంది పనిచేయా లని మంత్రి సోదరుడు రాహుల్ రెడ్డి సూచిస్తున్నారు. పట్టణంలోని 34 సచివాలయాను తనిఖీ చేసి తగు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. సచివాలయలకు వచ్చే ప్రజలకు పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇంత వరకు వార్డు ఇన్చార్జిలను నియమించలేదని ఎవ్వరైన వచ్చి బెదిరిస్తే తన దృష్టికి తీసుకొని రావాలని చెబుతున్నారు. సచివాలయ ఉద్యోగులను ఎవ్వరైన ప్రజలు ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకొని రావాలన్నారు. 12వ వార్డులో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా సచివాలయాన్ని మార్పు చేయడం జరిగిందే తప్ప ఎటువంటి రాజకీయ కోణాలు లేవని రాహుల్ రెడ్డి తెలిపారు.



మనకు ఇచ్చినటువంటి ధర్మాన్ని నిర్వర్తిస్తూ అందరినీ సముచిత స్థానంలో గౌరవించాలి. పది మందికి సమస్యలు పరిస్కరిం చినప్పుడే మన వృత్తికి న్యాయం చేసినట్లవుతుందన్నారు. అందరిలో మార్పు తీసుకు వచ్చి అనేక రకాలైనటువంటి సమస్యలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో పరిష్కరించుకుని రాయచోటి అభివృద్ధి పథంలో నడిపించే విధంగా మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని రాహుల్ రెడ్డి కోరారు.

**బిసిజి వ్యాక్సిన్లు వేయించుకోవాలి :**

బిసిజీ టీకా సురక్షితం అని, ఎటువంటి అపోహాలు లేవని ప్రతి ఒక్కరు తప్పకుండా బిసిజి టీకా వేయించుకుని క్షయ వ్యాధి నుండి విముక్తి పొందాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వయోజనులకు బిసిజీ టీకాలను ప్రతి సచివాలయంలో ఎఎన్ఎంల ద్వారా వేయించుకోవాలన్నారు. ఈ టీకా పైన ఎటువంటి అపోహలు, అనుమానాలు అవసరం లేదన్నారు. బిసిజీ టీకా బిడ్డ పుట్టినప్పుడు ఈ టీకా వేయడం జరుగుతుందిని, ఈ టీకా కొన్ని సంవత్సరాలు మాత్రమే క్షయ వ్యాధినుండి రక్షణ కల్పిస్తుంద న్నారు. మళ్ళీ వ్యాధి సోకే అవకాశం వున్నా వారిని గుర్తించి వారికి టీకా ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా రానున్నది వర్షాకాలం కాబట్టి ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లలోని చెత్తను డ్రైనేజి కాలువల్లో వేయకుండా మున్సిపల్ చెత్తబండిలో వేయాలన్నారు. పట్టణంలో ఎక్కువగా నీటి సమస్య ఉన్నదని, ఆ సమస్యను అధికమించేందుకు తగు చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ముఖ్యంగా వెలిగల్లు నీటిని చాలా మంది ప్రజలు డ్రైనేజి కాలు వల్లోకి వదిలివేస్తున్నారని దీని వల్ల నీరు వృధాగా పోతున్నదని తెలిపారు. ప్రతి ఒకరు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

**పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి :**

రాయచోటి పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని టిడిపి నాయకులు, మంత్రి రాముడు సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి సూచించారు. గత ప్రభుత్వంలో పట్టణంలోని కొత్తపల్లె ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో మంత్రి రాముడు సహకారంతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి రోజు వార్డులలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వార్డులలో డ్రైనేజి, తాగునీటి సమస్య, రోడ్లు, . విద్యుత్ సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## సీనియర్ సిటిజన్లకు అన్నివిధాలా అండగా ఉంటాం

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక జిఆర్టి హైస్కూల్ నందు ఎపి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా మరియు మదనపల్లి యూనిట్ అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ అధ్యక్షతన ఆదివారం జరిగింది.అలాగే కార్యదర్శి కరుణాకర్, కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య,వైస్ ప్రెసి డెంట్ జగన్మోహన్,ఆర్గనైజర్ కృష్ణమూర్తిలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశాని కి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యేని శాలువ,పూలమాల,పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సమావేశంలో మునిగోపాల కృష్ణ స్పందిస్తూ సీనియర్ సీటిజన్లకు కమ్యూనిటి హాల్ నిర్మాణం,మదనపల్లెను జిల్లా కేంద్రం చేయడం గురించి విన్నవించారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తు సీనియర్ సిటీజన్స్ కు కమ్యూనిటి హాల్ ఏర్పాటు,అలాగే మదనపల్లిని జిల్లా కేంద్రం చేయడం తన బాధ్యతగా స్వీకరించి అ హామీలను నెరవేరుస్తానన్నారు. అనంతరం కనకదాస చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పరంధామ గౌడ స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు స్కూల్ బాగ్స్ను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, తిమ్మయ్య,శివ ప్రసాద్,మక్బూల్ బాష,రామ చంద్రయ్య, కృష్ణకుమార్, నాగరాజు, కృష్ణ మూర్తి, పలువురు విశ్రాంత ఉద్యోగులు, టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసా గర్, నాగూర్ వలి,తమ్మిశెట్టి రామకృష్ణ,జెసిబి వేణులు పాల్గొన్నారు.

# మిషనరీ ఆస్తులపై రియల్ టర్ల కన్ను

మొదటిపేజీ తరువాయి

నిబంధనలను సూచించడంతో రియేల్ టర్లు ఒక్కసారిగా వెనక్కి వెళ్ళిపో యారు. అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అదే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది దురుద్దేశంతో ఏదో ఒక రూపంలో మిషనరీ ఆస్తులను తక్కువ నగదుతో కాజేయాలనే ఉద్దేశంతో తహ తహ తహ లాడుతున్నారని సంఘ సభ్యులు బహిరంగంగా తెలియజేశారు. ముఖ్యంగా మిషనరీ ఆస్తులను కొన్ని తీర్మానాలు చేసి ఉన్నారని అయితే కొంతమంది సంఘ పెద్దలు రాపూరు, గూడూరు ప్రాంతాలలో బోగస్ రిజిస్ట్రేషన్స్ సృష్టించి నగదు సొమ్ము చేసుకోవాలని దురుద్దేశంతో రియాల్ టర్లతో కుమ్మక్కయ్యారని దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకొని చర్చి ఆస్తులను కాపాడాలని ప్రస్తుత చర్చి సంఘ పెద్దలు వేడుకుంటున్నారు. ఇటీవల స్థానిక చర్చి సంఘ పెద్దలు నూతనంగా ఎన్నికైన టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు దృష్టికి చర్చి ఆస్తుల విషయం చర్చించగా ఎటువంటి అనుమానాలు వద్దని తప్పక అండగా ఉంటామని వారు అభయ మిచ్చినట్టు సంఘ సభ్యులు తెలిపారు.

# 65 మందికి గుండె పరీక్షలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని చిలమకూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం హోలీ స్టిక్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిం దని కడప హోలిస్టిక్ హాస్పి టల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నవీద్ అహ్మద్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తూ వారికి ఆసుపత్రి నందు చేసే అన్ని పరీక్షలు ప్రజలకు ప్రజ కు చేయిస్తూ హాస్పిటల్ ఉన్న తికి ప్రజల సేవ చేసుకోవటం కొరకు చాలా వరకు వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఆరోగ్యపరమైన సూచనలు సలహాలు ఇస్తూ ప్రజలను ఆరోగ్య పట్ల చైతన్య వంతులు చేయడమే ముఖ్య ఉద్దేశంతో శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. పొద్దుటూరుకు చెందిన హోలీ స్టిక్ హాస్పిటల్ బ్రాంచ్ డాక్టర్ త్రిలోక్నాథ్‌రెడ్డి ఎండి జనరల్ సర్జన్ మాట్లాడుతూ ప్రజలు అందరూ కూడా స్పందించారని 95 మంది పాల్గొన్నారు. అందులో 65 మందికి గుండెకు సంబంధించి ఈసీజీ, మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఎంపిటిసి నవీన్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోలేని పేదలకు, వృద్ధులకు చేసిమందులు అందించిన పోలీస్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం హోలిస్టిక్ మేనేజర్ డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వ హించడానికి అన్నివిధాల సహకరించిన ఎంపీటీసీ నవీన్ కుమార్, ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సౌకర్యార్థం రైళ్లు నిలపండి



పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ మండల కేంద్రం అయినా పుల్లంపేటలో ప్రజల సౌకర్యార్థం నంద్యాల - రేణిగుంట డెమో రైలు తిరుపతి-గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు కూడా స్టాపింగ్ ఇవ్వాలని మండలంలోని ప్రజలు అందరి తరఫున 100 మంది సంతకాలతోపై రైళ్లు నిలుపుదల కోసం పుల్లంపేట రైల్వే స్టేషన్ మాస్టర్ కి ప్రజలు వినతి పత్రం అందించారు. ఆదివారం పుల్లంపేట ప్రజలు పుల్లంపేట స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందించిన తర్వాత మాట్లాడుతూ పుల్లంపేట మండలం నుండి విజయవాడ గుంటూరు ప్రాంతా లకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భారీగా ఉన్న చేనేత కార్మికు లు కూడా వ్యాపారాల కోసం ఇతర పట్టణాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని నంద్యాల, గుంటూరుకు వెళ్లే రైలు నిలుపు దల చేస్తే అందరికీ ఉపయోగంగా ఉంటుంది, ఇప్పటికే నడుస్తున్న రెండు ప్యాసింజర్ రైలు ప్రజ లకు వినియోగంలోకి వచ్చాయని, అయితే ప్రజల సౌకర్యాన్ని ఈ రెండు రైళ్లు కూడా పుల్లంపేటలో ఆగే ఏర్పాటు చేస్తే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని తెలియజేశారు.

## వర్షం కోసం విరాట పర్వం చదివిన గ్రామస్తులు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో ఆదివారం ఆ గ్రామస్తులు వర్షాలు సరైన సమయంలో కురవలేదని విరాట పర్వం చదివిస్తే వర్షాలు పడి ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాల ని కోరుకుంటు అంబకపల్లె గ్రామస్తులు విరాటపర్వం ఆలపించారు. గ్రామ శివార్లలో ఉన్న గంగమ్మ కట్టమీద ఉద యం 6 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు నిష్టతో గ్రామ పెద్దలు విరాటపర్వం చదివి వినిపించారు. సాయంత్రం భజన బృందం మధ్య ఊరేగింపుగా బొడ్రాతి గంగమ్మ వద్దకు చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అని ఆ గ్రామ పెద్దలు వివరించారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.



# వైభవంగా శెట్టిపల్లి పెద్దరంగప్ప,కమలమ్మ షష్టిపూర్తి

## హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : మండలంలోని వేంపల్లి పంచా యతీ, బండకాడపల్లికి చెందిన శెట్టిపల్లి పెద్దరంగప్ప, కమలమ్మ షష్టిపూర్తి మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. వారి కుటుంబ సభ్యుల సమక్షం లో కన్నుల పండుగలా సాగిన ఈ వేడుకకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భార్యాభర్తలుగా అన్యోన్య జీవితం సాగించి శెట్టిపల్లి పెద్దరంగప్ప,కమలమ్మలు ఆదర్శ దంపతు లుగా నిలిచారని కొనియాడారు. యువ దంపతులు వారిని స్ఫూర్తిగా తీసు కోవాల న్నారు. జీవితంలో కష్టసుఖాలను పాలుపంచుకోవడమే దాంపత్య జీవితానికి నిదర్శనమని వారు చాటిచెప్పారని కితాబునిచ్చారు.ఇందులో భాగంగా శెట్టి పల్లి పెద్దరంగప్ప,కమలమ్మ దంపతులను అక్షింతలతో ఆశీర్వదించారు. అనం తరం బంధువులు, గ్రామస్తులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో కుమారుడు శెట్టిపల్లి ప్రసాద్,కోడలు శెట్టిపల్లి లక్ష్మీ, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ,రాధమ్మ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# జిపిఎస్ రాజపత్రంను రద్దు చేయాలి




రాజంపేట, మేజర్ న్యూస్ సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం ను విడుదల చేయడం పట్ల యుటిఎఫ్ నిరసన కార్యక్రమం నిర్వ హించారు. గెజిట్ నోటిఫికేషన్ నిలుపుదల చేయాలి యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పినా పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడు దల చేయలేదని, ఇప్పుడు బ్యాక్‌డేట్‌తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ అన్నారు. యుటి ఎఫ్ అన్నమయ్య జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్, కడప జిల్లా అధ్యక్షులు విజయకుమార్ డీఈవో క్యాంపు కార్యాలయం రాజం పేట ముందు జిపిఎస్‌కు సంబంధించిన రాజపత్రాలను దగ్ధం చేసి నిరసనను తెలియజేశారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగు లం దరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ ఉపాధ్యాయులు మోసపుచ్చుటమేనని తెలిపారు. రాజ పత్రాన్ని రద్దు చేయాలని, తక్షణం పాత పెన్షన్‌ని పునరు ద్ధరించడానికి కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులకు కూడా పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్‌రాజు, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బ య్య, ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, రాజంపేట మండల అధ్యక్షుడు నాగేంద్ర, శివ కుమార్, రఫీ, రమేష్, ఉదయ్ భాస్కర్, విశ్వనాథ్, మురళి పాల్గొన్నారు.

# ఘనంగా చిన్న సరిగెత్తు కార్యక్రమం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలంలోని వెల్లటూరు గ్రామంలో మొహ రం వేడుకల్లో భాగంగా ఆదివారం చిన్న సరిగెత్తు కార్యక్రమం ఘనంగా జరి గింది, మాజీ సర్పంచ్ పెద్ద మల్లారెడ్డి కుటుంబీకులు పీర్లకు పూల మాలలు సమర్పించి మంగళ వాయిద్యాల ఊరేగింపు నిర్వహించారు, హిందూ ముస్లింలు సోదర భావంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, బుధవారం పెద్ద సరిగెత్తు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు బాబా ఫక్రుద్దీన్, బాబు, మీరు సాహెబ్ తెలిపారు.

# దళిత ప్రభాకర్‌ను గాయపరిచిన వారిని అరెస్టు చేయాలి : సిపిఎం



కడప రిమ్స్ మేజర్ న్యూస్: కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామంలో కుల అహంకారంతో కదిరి ప్రభాకర్ అను వ్యక్తిపై వేడి వేడి ఆయిల్ తో దాడి చేసిన వెంకట సుబ్బారెడ్డిని అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ 307 క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు ఆదివారం కడప రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందు తున్న బాధితున్ని వారు పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దళిత సంఘాలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి ఒంటి మిట్ట మండలం కార్యదర్శి కోనేటి నరసయ్య సిద్ధవటం మండల కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఏపీ ఎలక్ట్రిసిటీ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల, ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏ ఐ టి యు సి అనుబంధ ఏ.పి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె. బ్రహ్మానందరెడ్డి, సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం పోరు మామిళ్ల టౌన్ లోని భవన్ నందు ఏ.పి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ విద్యుత్ సంస్థలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీవితాలలో ఎలాంటి పురోగతి లేదని వారన్నారు. అందరికీ వెలుగులను అం దించిన వీరు మాత్రం చీకట్లో మగ్గుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పాట్ బిల్లిం గ్ చేసే కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, వారం దరికీ పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత 20 సంవత్స రాల క్రితం ఉన్న ఉద్యోగులే ఇప్పుడు కూడా ఉన్నారని, కానీ రోజు రోజుకు నూతన కనెక్షన్లు పెరిగిపోతున్నాయని అందుకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్యను కూడా పెంచాలని వారు డిమాండ్ చేశారు. వినియోగ దారుల కనెక్షన్లకు అనుగుణంగా విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్న పురుగు సేవల ఉద్యోగు లందరినీ క్రమబద్ధీకరించి వారందరికీ న్యాయం చేయాలని, ఉన్న ఉద్యోగుల పని భారాన్ని తగ్గించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు రిటైర్మెంట్ సందర్భంలో విద్యుత్ సంస్థలు కనీ సం 10 లక్షల రూపాయలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటి యుసి అనుబంధ సంఘాలను అన్నిటినీ ఐక్యం చేసి విద్యుత్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగులు కార్మికులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో కార్యాచరణను చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయ కులు నవీన్, సుబ్బయ్య, రమేష్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, గురుస్వామి, ఓబయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన ప్రజా సంఘాలు

కడప రూరల్ మేజర్ న్యూస్: పెన్న పేరూరు చెందిన అగ్ర వర్ణ కులం వారి చేతిలో వేడి నూనె దాడిలో తీవ్రంగా గాయపడ్డ దళిత మాల కులానికి చెందిన కదిరి ప్రభాకర్ కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఆదివారం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ నగర కార్యదర్శి మడగలం ప్రసాద్, ఓబిలి విజయ కుమార్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కె మునెయ్య పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై దాడులు చేస్తున్నా పాలకులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు దాడి పాల్పడిన గజ్జెల వెంకట సుబ్బారెడ్డి వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దాడుల నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

## ఆరోగ్యమాత నూతన సహాయ డైరెక్టర్‌గా పిల్లి మహేష్



కడప ఎర్రముక్కపల్లె, మేజర్‌న్యూస్: మరియ మాత సన్నిధి, ఆరోగ్య మాత పుణ్యక్షేత్రం నందు పనిచేసే భాగ్యం లభించడం తనకెంతో అదృష్టమని, నూతన సహాయ డైరెక్టర్ రెవ ఫాదర్ పిల్లి మహేష్ అన్నారు.ఆదివారం కడప రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం కార్యాలయంలో శాంతి సేవా సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ బృందం గౌరవప్రదంగా ఆయనను కలిసి శాలువాతో కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫాదర్ పిల్లి మహేష్ మాట్లాడుతూ, కడప అపోస్తులిక పాలనాధికారి బిషప్ డాక్టర్ గాలి బాలి ఆదేశాల మేరకు, నెల్లూరు మేత్రాసనం నుండి రాయలసీమకు తలమానికమైన కడప వేళాంగిణి ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం నందు సేవ చేయడానికి తనను నియమించారని, ఇది తనకు దక్కిన భాగ్యమని ఆ మరియ తల్లికి, బిషప్ గాలి బాలికి రుణపడి ఉంటానని, రానున్న రోజుల్లో మరియ తల్లి జయంతి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గతంలో పనిచేసిన సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాదుకు బదిలీ అయ్యారని, ఆయన నిర్వహించే కార్యక్రమాలను తాను చేపడతానని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, మనోహర్, స్రవంతి, అమృత, సుధాకర్, వినీత్, పావని, రత్నకు మారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

### ఉచితంగా మందులు పంపిణీ



రాయచోటి, మేజర్ న్యూస్: ఎంఎ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో లైఫ్ లైన్ ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం కొత్తపల్లెలోని బడి కరీమియామసీదు ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఎంఎ వెల్ఫేర్ సొసైటీ జాయింట్ సెక్రటరీ నహవిల్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అత్యంత అనుభవం కలిగిన డాక్టర్లు రబ్బాని, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ అబీద్, డాక్టర్ పెంచలయ్య, వైద్య బృందం ప్రజలకు వైద్య సేవలందించారు. ఈ వైద్య శిబిరానికి రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, తెలుగ దేశం పార్టీ నాయకులు మంత్రి రాముడు సోదరులు మండిపల్లి రాహుల్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రసాద్ బాబును, రాహుల్ రెడ్డిని శాలువతో సత్కరించారు. అనంతరం రాష్ట్రటీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ఎంఎ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులను అభినందించారు. అంతే కాకుండా తమ సమయాన్ని వెచ్చించి అందించేందుకు వచ్చిన వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహార అలవాట్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని కొత్తపల్లి ప్రాంతంలో నివాసం ఉండే వారికీ ఉచిత వైద్య సేవలు కల్పించిన ఎంఎ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయచోటి మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు కూడా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పుడే వైద్యులను సంప్రదించి కావాల్సిన వైద్య సదుపాయాలను పొందినప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి, గాజుల ఖాదర్ బాష, వతన్ నిసార్, న యాన ఇర్షాద్ ఖాన్, వైద్యబృందాన్ని సొసైటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## మామూళ్ల మత్తు వీడని ముదివేడు పోలీసులు

### మితిమీరిపోతున్న వీధి రౌడీలు

కురబలకోట, మేజర్‌న్యూస్ : ముదివేడు పోలీసులు మామూళ్ల మత్తులో జోగుతుండడంతో మండలంలో వీధి రౌడీలు, పేకాట రాయుళ్ళు, గంజాయి ముఠా రెచ్చిపోతున్నారు. ఎంతలా అంటే ఆర్టీసీ డ్రైవర్ హారన్ వేశాడని అల్లరి మూక డ్రైవర్ మీదకే గలాటకపోతే అడ్డు చెప్పిన హొంగార్డ్‌నే కొట్టడం విశేషం. అంటే పోలీసులు వారికే సలాంలు కొడుతున్నారంటే మామూళ్ల జోరు కాదా అని ప్రజలు నవ్వుకుంటున్నారు. అదే కాక ఒక సామాన్యుడు ఎస్సైని ట్రాఫిక్ ఎందుకు బంద్ అయిందని అడిగితే నన్నే ప్రశ్నిస్తావా లోపలే స్తానని రంకులేయడం ఏమిటనీ ప్రజలు విస్తుపోతున్నారు. కాలేజ్ ముందర గంజాయి మాదక ద్రవ్యాలు అమ్ముతున్న పట్టించుకోవటం లేదని అంటున్నారు. మండలంలో విచ్చలవిడిగా పేకాట ఆడుతున్న పట్టించుకోవడంలేదంటున్నారు. కోడి పందాలు, సారాయి అమ్మకాలు వంటివి ఎన్నో జరుగుతున్న పోలీసులు చూసి చూడనట్లు ఉండడం నెలనెల మామూళ్లే కారణమని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా సామాన్య ప్రజలను బెదిరించే ముదివేడు పోలీసులు వీరిని అదుపు చేయడంలో విఫలమయ్యారని ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇకనైనా ముదివేడు పోలీసులు తీరు మార్చుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న గంగమ్మ దేవస్థానం



లక్కిరెడ్డిపల్లె, మేజర్‌న్యూస్ : లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లోని వెలసిన శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి భక్తులతో కిటికీటలాడినది గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు అనంతరం ఆ తల్లికి బోనాలు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తారు చుట్టుపక్కల గ్రామాలే కాక పక్క జిల్లాల నుంచి కూడా గంగమ్మ తల్లి దర్శనం చేసుకొని వారు తీర్థప్రసాదాలు తీసుకొన్నారు కోరికలు తీర్చే తల్లిగా పిలవబడుతారు వచ్చిన భక్తులకు దేవాలయ శాఖ వారు అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మారుతీ ప్రసాద్ వారి సిబ్బంది మార్కండేయ పూజార్లు చెల్లు వంశీకులు భక్తులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక



జమ్మలమడుగు, మేజర్ న్యూస్ : ానవసేవే మాధవసేవ అని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రిటైర్డ్ ఎంఈఓ మస్తాన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ పాలా నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు శివశంకర్ రెడ్డి, జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషా, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సీనియర్ సభ్యులు ధని రెడ్డి ఓబులరెడ్డి, మాధవ గోపాల్ రెడ్డి,తిమ్మారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇప్పటికే రాష్ట్రం లోని లక్షలాదిమందికి సేవా కార్యక్రమాలుఅందుతున్నాయని తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా వివిధ రకాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ అదృష్టం అన్నారు. విద్యార్థులకు సేవా దృక్పథంపై అవగాహన కల్పించడం, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటడం, అనాధలకు, మతి స్థిమితం లేని వారికి ఆసరా కల్పించడం, వారిని అనాధ శరణాలయాల్లో చేర్పించడం అనాధ శవాలకుఅంత్యక్రియలు నిర్వహించేందుకు తగు ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్నామని తెలిపారు. అనంతరం జమ్మలమడుగు పట్టణ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షులుగా బీటి నరసింహా రెడ్డి, ఉపాధ్యక్షులుగా సంజీవ రాయుడు, ప్రధాన కార్యదర్శిగా పార్థసారథి, కోశాధికారిగా వి. సుధాకర్ గుప్తా, జాయింట్ సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి, తదితర సభ్యులు నూతన కార్యవర్గంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కార్యవర్గ విధివిధానాలపై చర్చించి సీనియర్ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పల్లా తిరుపతయ్య, మల్లెంకొండు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, ఎం. శివగణపతి, ఈశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బేపారి మహమ్మద్ మజహార్ అలీ, పల్లా ఆనందబాబు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితుడి పై దాడి హేయమైన చర్య

### జై భీమ్ మాల మహాసేన



కడప సిటి మేజర్ న్యూస్: ఒంటిమి ట్ట మండలం పెన్నపేరూరు గ్రామం దళిత కులానికి చెందిన కదిరి ప్రభాకర్ అనే 55 సంవత్సరాల వయసు గల వ్యక్తి తమ అరుగు పై కూర్చున్నాడని కుల దూరహంకారంతో వేడి నూనె పోసి తీవ్రంగా గాయ పరిచిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కాస్తున్న నేటికీ దళితులకు స్వేచ్ఛ రాలేదని దళితుల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా ఇంకా దళితులపై దాడులు, ఛీత్కారాలు కులధూషణ జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి దళితులే హెూమ్ మంత్రులుగా వున్నప్పటికీ ఇంకా దళితులంటే చిన్నచూపా అని ప్రశ్నించారు. దళితుడు అరుగుపై కూర్చున్నాడని కులం పేరుతో దూషించి వేడి నూనె పోయడం దారుణమని వాపోయారు మానవత్వం లేకుండా ప్రవర్తించి ఈ దుర్ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి భాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో అన్ని దళిత సంఘాలను కలుపుకొని భాధితుల తరపున పోరాడు తామని చెప్పారు. నూనెతో దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యయత్నం నమోదు చేసి కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో యస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ వైస్ ప్రెసిడెంట్ శేఖర్, జై భీమ్ మాల మహాసేన ప్రధాన కార్యదర్శి చైతన్య పాల్గొన్నారు.

## సంపద కేంద్రాలా..లేక దరిద్ర కేంద్రాలా?

### గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పడకేసింది

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్వచ్ఛ భారత్ మిషన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద సృష్టించేందుకు నిర్మించబడిన సంపద కేంద్రాలు దరిద్ర కేంద్రాలుగా తయారైన్నట్లు మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి వేంపల్లెలోని సంపద కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గతంలోని టిడిపి ప్రభుత్వ హయాంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు రూ. 10 లక్షల మేర నిధులతో వేంపల్లెలో సంపద కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అయితే నిర్వహణ లేని కారణంగా అవి నిరుపయోగంగా మారాయని ఆవేదన వెలిబుచ్చారు. సంపద కేంద్రాలు దిష్టిబొమ్మలుగా, దరిద్ర కేంద్రాలుగా దర్శనమిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఇదేతరహాగా నెలకొందన్నారు. అలాగే గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పనులు పడకేసిందన్నారు. దీంతో ఎక్కడ చూసినా డయేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రభలుతున్నాయని, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. సిబ్బందికి జీతాలు లేక విలవిలలాడే పరిస్థితి దాపురించిందని, ట్రాక్టర్లు, ట్రైసైకిల్లు మూలన పడ్డాయన్నారు. ప్రభుత్వం సంపద సృష్టించి పేదలకు పంచుతామని చెబుతుందని, ఇప్పటికే నిర్మించబడి ఉన్న సంపద కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, బద్రీ, వినయ్, రాజా, మాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి: డివైఎఫ్ఐ



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ప్రస్తుతం డయేరియా ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖా అధికారులు జిల్లా లో రెగ్యులర్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వున్న జిల్లా ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివకుమార్ మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణం పరిస్థితులు మార్పు, దోమల వల్ల డయేరియా విజృంభ భావిస్తోందని అన్నారు.జిల్లా లో డయేరియా వల్ల ప్రజలు నిత్యం ఆసుపత్రుల పాలు అవుతున్నారని ఇదే అదునుగా చూసుకొని ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు ప్రజల వద్ద విపరీతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని మండి పడ్డారు. .గ్రామీన ప్రాంత ప్రజలు ఆర్ఎంపీలు ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారని విమర్శించారు. డయేరియాతో మరణాలు కూడా సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గత కొద్ది రోజుల క్రితం ఖాజీపేటలో ఒకరు చనిపోవదం కూడా జరిగిందని చెప్పారు. అలాగే నీటి కలుషితం, ఫుడ్ పాయిజన్ వలన స్కూల్స్, హాస్టల్స్‌లలో కూడా విద్యార్థులు ఈమధ్యనే అనారోగ్యాల భారిన పడిన సంఘటనలు చూస్తున్నామని అన్నారు.ఇటువంటి తరుణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని గ్రామీణ ప్రాంతాలు, స్కూల్స్,హాస్టల్స్‌లలో రెగ్యులర్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. దోమల నివారణకు రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని డివైఎఫ్ ఐ తరుపున కోరుతు న్నామన్నారు ఈ సమా వేశంలో నగర ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అన్నదానం



రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట లోని పాత బస్టాండ్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే లయన్ నాశరుద్దీన్ తండ్రి రెహమాన్ జ్ఞాపకార్థం నేడు పాత బస్టాండ్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఫుడ్ ఫర్ హంగ్రీ ఆకలిగున్నవారికి పట్టెడు అన్నం పెట్టడంలో ఎంతో తృప్తి ఆనందం ఉంటుందని, లైయన్స్ క్లబ్ ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని, ప్రపంచవ్యాప్తంగా ప్రతినిత్యం ప్రతిరోజు ప్రతి నిమిషం ప్రపంచంలో ఎక్కడో ఒకచోట లైయన్స్ క్లబ్ ద్వారా సేవలు అందుతున్నాయని, అటువంటి క్లబ్లో సభ్యులుగా ఉన్న వారందరూ ధన్యులని సమాజంలో సందర్భాన్ని అనుసరంగా అనేక రకాల సేవా కార్యక్రమాలు లైన్స్ క్లబ్ నిర్వహిస్తుందని,రాబోయే రోజుల్లో పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం పేద ప్రజలకు మెడికల్ క్యాంప్స్ నిర్వహించడం లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంఘరాజు నరసింహరాజు, లైన్స్ క్లబ్ సభ్యులు విడికిట్టి నాగేశ్వరావు, షేక్ అబ్దుల్లా, టీ లక్ష్మీనారాయణ, ఏ వెంకటసుబ్బయ్య నాయుడు, మద్యపట్ల రామకృష్ణ నాయుడు, రామచంద్రరాజు, నాగేశ్వర చౌదరి, పెనిగలపాటి చంద్ర, లైయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు మలిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తా

## ఎమ్మెల్యే షాజహాన్ భాషా హామీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర అమోఘమని,పాత్రికేయుల అభివృద్ధి సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని, త్వరలోనే ప్రెస్ క్లబ్ కొరకు రెండు కుంటలు కేటాయిస్తామని, పాత్రికేయుల ఇంటి నిర్మాణాల కోసం ఒక్కొక్కరికి కుంట స్థలం,15 బస్తాలు సిమెంట్, ఉచితంగా ఇసుక ఇళ్ల నిర్మాణాల వద్దకే చేరుస్తానని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు సెక్రటరీ చంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత్రికేయులందరూ నిరుపేదలేనని,మీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకుంటామన్నారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకమని కావున మదనపల్లె అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు.పాత్రికేయులు ప్రజలకు,ప్రభుత్వానికి వారధులని కితాబుచ్చారు. అన్ని రంగాల్లోను,అన్ని వర్గాలవారిని,చైతన్య పరుస్తూ ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న పాత్రికేయులకు తమవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.గత ఐదేళ్లలో మదనపల్లె పరిసరాలు పెద్ద స్థాయిలో భూ కబ్జాలకు గురయ్యాయన్నారు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ఇంకొకరు కబ్జా చేయాలంటే భయపడే విధంగా చేసి ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పరిరక్షించడమే తన ధ్యేయమన్నారు. ఈ విషయంలో పాత్రికేయులు సైతం సహకరించి నిజాన్ని నిర్భయంగా ప్రచురించాలని కోరారు.నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరి సమస్యలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్, నాగూర్ వలి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్ర, రమేష్, సీనియర్ పాత్రికేయులు శ్రీనివాసులు, శివారెడ్డి, శ్రీనివాస గౌడ్, వంశీ, రెడ్డెప్ప, నక్కింటి మోహన్, జిలాని, బాలనాగు, శివప్రసాద్, సూర్య శ్రీనివాసులు,ఈశ్వర్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, గోపాల్, సీతారామ్, కిరణ్, శ్రీనివాసరావు, ఎస్వీవీ ప్రసాద్, మైసూర్ శ్రీనివాసులు, నక్కింటి రవీంద్ర, శ్రీనివాసులు రెడ్డి, రామకృష్ణ, అశోక్ కుమార్, రామశేషు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణ కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె, మేజర్ న్యూస్: మండలంలోని చిప్పిలి నందు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై పశువైద్య శిబిరం మరియు పశుగ్రాస వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయం తర్వాత పాడిపరిశ్రమపై ఎక్కువమంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారని, పశు సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా పాడి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. భవిష్యత్తులో పాడి రైతులకు సబ్సిడీ రుణాలు అందజేస్తామన్నారు. ముందుగా బీదం గురునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ చిప్పిలి పశువైద్య శిబిరానికి పెద్దఎత్తున పాడిరైతులు తరలివచ్చి తమ ఆవులకు వైద్యం చేయించుకోవడం జరిగిందన్నారు.తమ ఆహ్వానం మేంకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జహాకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, పశువైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంద్రాయుడు, చంద్ర ప్ప, వెంకటరమణ, నయాజ్, ఖాదర్, బావాజాన్, బండి అమర, కిరణ్, జయప్రకాష్,వాసు,నాగూర్ వలి,జేసిబీ మధుసూదన్ రెడ్డి,శీనా నాయక్,జేసిబీ వేణు, జీవీ నాయుడు, వెలుగు వెంకటేష్, శివకుమార్, చంద్రశేఖర్, గంగులు, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

# సింగణమల యానాదయ్యని పరామర్శించిన బత్యాల



పెనగలూరు,మేజర్‌న్యూస్: రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం సింగనమల గ్రామనివాసి టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సింగణమల యానాదయ్య కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద బెడ్ రెస్ట్‌లో ఉండగా ఆదివారం నాడు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి తగు జాగ్రత్తలు తెలియజేసి తొందరగా కోలుకొని మనపటిలాగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తూ, మీకు అన్ని విధాల అందుబాటులో అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీకి రూ.15,116 ఆర్థికసాయం

**రెడ్డి కమ్యూనిటీ డెవలప్ మెంట్ సొసైటీకు కంచర్ల వెంకట సర్వోత్తమ రెడ్డి**



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీకి పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి రూ. 15,116 లు ఆర్థిక సాయం అందించారు. డిఎస్ ఆధ్వర్యంలో రెడ్ల ఘన చరిత్రను రాబోవు తరాలవారికి రెడ్డి జాతి వైభవాన్ని గురించి తెలుసు కొనుటకు వీలుగా "రెడ్ల ఘన చరిత్ర" పుస్తకం రూపంలో రేపటి తరాలకు అందించాలని ఉద్దేశంతో ప్రచురణ కోసం వైయస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చెందిన కంచర్ల వెంకట సర్వోత్తమ రెడ్డి సహృదయంతో ధన సహాయాన్ని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డికి సభ్యులు రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డికి అందజేయడం జరిగింది. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాలువ శ్రీలత రెడ్డి జాతీయ కన్వీనర్ వల్లపురెడ్డి వెంగలరెడ్డి, కంచర్ల వెంకట సర్వోత్తమ రెడ్డి కి హృదయ పూర్వక దన్యవాదములు తెలిపారు.

# ఉచిత మెడికల్ క్యాంపు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : రామస్ శ్రీకర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా సాగింది. ఆదివారం చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్ లో పేరు మోసిన వైద్యులచే మెగా మెడికల్ కాపు నిర్వహించడంపై పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకర హాస్పిటల్ చైర్మన్, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం వల్ల సాధారణ పేద రోగులు కూడా నాణ్యమైన వైద్యాన్ని పొందవచ్చునని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చింతకొమ్మదినిలో ఏర్పాటు చేసిన ఈ క్యాంపుకు పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొనడం తనకెంతో సంతృప్తినిచ్చిందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నరాలు ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య సౌకర్యాలు అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర,రామస్ శ్రీకర హాస్పిటల్ మేనేజర్ డీసీఎన్ బాబు, వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# గండికోటను పర్యటకంగా అభివృద్ధి చేయండి - జనసేన



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజవర్గంలోని గండి కోటను పర్యటకంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను జమ్మలమడుగు జనసేన కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున కోరారు. ఆదివారం ఉదయం నంద్యాలలో ఆర్కే పంక్షన్ హాల్ నందు పర్యాటక శాఖ మంత్రి మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్‌ని కలిసి నియోజకవర్గ స్థాయిలోని సమస్యలను, గండికోట పై ఒక నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో గండికోట పురాతనమైన స్థలం అన్నారు. గండికోటకు 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చి ఇక్కడి ఆహ్లాదకరమైన ప్రదేశాన్ని చూసి ప్రపంచ పర్యాటకంగా గండికోటను అభివృద్ధి చేయాలని అందుకు తగ్గట్లు ఉత్సవాలు నిర్వహించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో వెనకడుగు వేశారని గుర్తు చేశారు. అలాగే దానవులపాడు లోని జైనమత ప్రదేశం, మైలవరం మ్యూజియంను నియోజకవర్గంలోని మైనార్టీ వారి సమస్యలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు చెందిన సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. ఆమేరకు పర్యాటక శాఖ మంత్రి స్పందించి గండికోటను కచ్చితంగా సందర్శించి దాని అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గండికోట పర్యాటకం పై తనకు అందుబాటులో ఉండాలని తనతో చెప్పారన్నారు. అడిగిన వెంటనే స్పందించినందుకు జమ్మలమడుగు జనసేన పార్టీ తరుపున మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో నాగార్జునతో పాటు డిస్ట్రిక్ ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డుగోలుగా కబ్జాకు యత్నం

## న్యాయం చేయండి అంటూ అధికారులను ఆశ్రయించిన ఆనంద్ కుమార్



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఓబులవారిపల్లి మండలం తడికెల బయలు గ్రామానికి చెందిన సిద్యాల శ్యామలమ్మ రామకృష్ణ వర్మ కుమారులు మొత్తం నలుగురు సంతానమని బ్రతుకుతెరువు రీత్యా మేము అన్నదమ్ములమంతా వివిధ ప్రాంతాలలో జీవనం సాగిస్తున్నామని సుత్యాల ఆనంద్ కుమార్ వర్మ తెలిపారు. తడికెల బయలు గ్రామంలో ఇంటి స్థలం ఉండేదని బ్రతుకుతెరువు నిమిత్తం తమిళనాడు తంజావూరులో వెళ్లి జీవనం సాగిస్తున్నామని తన తల్లి శ్యామలమ్మ వృద్ధురాలు కావడంతో తమ దగ్గరే ఉండేదని అదే గ్రామానికి చెందిన ముండ్ల పాటి వెంకట్ రాజు రామచంద్ర రాజు వారి బంధువులు తమ ఆధీనంలో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని జూన్ 24వ తేదీన పోలీస్ వారికి కంప్లేట్ కూడా ఇవ్వడం జరిగిందని పోలీసు వారు పిలిపించి విచారించి ఆ భూములపైన ఇక ఎవ్వరు వెళ్లిన చట్టరీత్య చర్యలకు బాధ్యులనని బాధ్యత వహిస్తూ పోలీస్ వారికి వినతి పత్రం రాసి ఇవ్వడం జరిగిందన్నారు మరలా తిరిగి మా స్థలంలో మేము గృహం నిర్మించుకునేందుకు పనులు ప్రారంభిస్తుండగా బూతులు తిడుతూ అనరాని మాటలు అంటూ అడ్డగించేందుకు ప్రయత్నిస్తున్నారని సంబంధిత రెవెన్యూ పోలీస్ శాఖ ప్రభుత్వ అధికారులు న్యాయం చేయాలని బాధితులు మీడియా ద్వారా కోరడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న యల్లటూరి



రాజంపేట, మేజర్‌న్యూస్ : నందలూరు మండల పరిధిలోని మూతపడిన ఆల్విన్ కర్మాగారం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో ఒకరు మృతి చెందగా, 20మంది గాయపడ్డారు. తిరుపతి నుంచి జమ్మలమడుగు కి వెళుతున్న ఆర్టీసీ బస్సు, కడప వైపు నుంచి వస్తున్న లారీ బస్సును ఢీకొన్న ఘటనలో బస్సు కండక్టర్ రాముడు (40) అక్కడికక్కడే మృతి చెందగా,20 మంది ప్రయాణికులకు గాయాలు కావడంతో గాయపడిన వారిని108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక చికిత్స తరలించగా విషయం తెలుసుకున్న రాజంపేట జనసేన పార్లమెంట్ ఇన్‌చార్జి యలటూరి శ్రీనివాసరాజు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులకును పరామర్శించి మెరుగైన వైద్యం కోసం ఉచిత ప్రవేటు అంబులెన్సు ఏర్పాటు చేశారు. ఆయన వెంట ముఖ్యమైన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి అక్రమాలపై చంద్రబాబుకు ఫిర్యాదు



రాజంపేట, మేజర్‌న్యూస్: రాజంపేట నియోజకవర్గం లో వైసీపీ నేతల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ పార్టీ కార్యాలయం నందు ఆదివారం ఉదయం ముఖ్యమంత్రిని కలిసి వివరాలు అందజేశారు. రాజంపేటలో పార్టీకి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. అన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గన్నేసుబ్బ నరసయ్య నాయుడు తెలిపారు.

# ఆరోగ్య దాతలకు వందనం

## పారిశుధ్య కార్మికులతో పంతగాని ముఖాముఖి - చెత్తను శుభ్రం చేసిన పంతగాని - అందరి ఆరోగ్యం మీ చేతుల్లోనే - ప్రభుత్వం అండగా ఉంటుంది - ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న వారికి రుణపడి ఉంటాం - - పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం..





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: సమస్యలను ఎత్తిచూపడంలోనూ, సమాజంలో మంచి చేస్తున్న వారిని ప్రోత్సహించడంలోనూ టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ రూటే సపరేటు అని మరోసారి నిరూపించుకున్నారు. ఆదివారం నాడు ఉదయం రైల్వేకోడూరులో పారిశుద్ధ కార్మికులతో ఆయన ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల వలన ప్రజలకు కలుగుతున్న లాభాలను తెలియజేసి, వారిని అభినందిస్తూ న్యాయం చేస్తామని, ఎవరు మిమ్మల్ని తక్కువ చేసిన ఉపేక్షించమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారంటే తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పని చేస్తున్న పారిశుధ్య కార్మికులే కారణమని, అలాంటి కార్మికులను గౌరవించుకోవడం మన ధర్మమని, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయంటే వారిదే ప్రధాన పాత్ర అని, తెల్లవారకముందే పరిసరాలు అన్ని శుభ్రం చేస్తూ తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని, అందరి ఉద్యోగాల కంటే పారిశుధ్య కార్మికుల ఉద్యోగం చాలా క్లిష్టమైనదని, మరి అలాంటి వారికి అండగా నిలిచి వారికి భరోసా కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో ప్రతి ఊరు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని తమ అభిమతమని, అలా ఉండాలంటే అందుకు పారిశుద్ధ కార్మికుల పాత్ర ప్రధానమైనదని కావున ప్రతి ఒక్కరూ వారికి అండగా నిలుస్తూ గౌరవించాలని, మిగిలిన పనులతో పోలిస్తే వారి పని అందరికీ నచ్చకపోయినా అది ఒక ఉద్యోగంగా భావించి పనిచేస్తున్న కార్మికులకు గౌరవం ఇవ్వాలని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా తప్పనిసరిగా పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. చెత్త ఎత్తే పని అనుకోకుండా ప్రజలు వేసే చెత్తను తమ నెత్తిన పెట్టుకొని వారికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న ఆరోగ్య దాతలుగా పారిశుద్ధ్య కార్మికులు గర్వపడాలని, ఎవరైనా వారిని తక్కువ చేసి చూస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వం లో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ మున్ముందు అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని, అందులో ప్రధాన పాత్ర పారిశుధ్య కార్మికులదేనని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు తో కలిసి ఆయన కూడా రోడ్లు ఊడ్చి వారికి చేతులెత్తి నమస్కరించారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు అల్పాహారం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించి రుణం తీర్చుకోలేమని తప్పని సరిగా న్యాయం చేస్తామని తెలిపారు. చంద్రన్న బాటలోనే ప్రతి గ్రామ అభివృద్ధి, పచ్చదనం, పరిశుభ్రత కోసం ప్రతినిత్యం ప్రజలతోనే మమేకమవుతామని పంతగాని తెలియజేశారు.


సూర్య
www.SURYAA.com

**గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా నడుపబడుతున్న సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను**

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# పల్లె సీమలో సినిమా సందడి

### కొర్రపాడుకు చేరుకున్న నవ యువ తారాగణం



రాజుపాళెం, మేజర్ న్యూస్: అమలినప్రేమ నిస్వార్ధమైన యువతి యువకుల్లో మొదలయ్యి అనేక ప్రేమ భావాలు వాటి చుట్టూ అల్లుకున్న అనురాగాలు కుటుంబ సపరివార సమేతంగా చూడదగిన చిత్రం కొర్రపాడు గ్రామంలో ఆదివారం జరిగిన సినిమా చిత్రీకరణ సన్నివేశాలు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యంగ్ బ్లడ్ పిక్చర్ బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. గత ఏడాది విడుదలైన బలగం సినిమాలో నటించిన తారాగణం కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు.స్థానిక బిసీ కాలనీలోని ఎం హెచ్ కళ్యాణ మండపంలో హీరో హీరోయిన్ల మధ్య నిశ్చితార్ధ వేడుకల దృశ్యాలను చిత్రీకరించారు.ఈ సినిమా సన్నివేశాల్లో సరదాగా గ్రామానికి వచ్చిన హీరోకు అక్కడే ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తూ ఉన్న మాజీ ప్రేయసిని  కలిసి నప్పుడు వారి ఇద్దరి మధ్య కలిగే భావద్వేగాల దృశ్యాల చిత్రీకరణ అబ్బుర పరిచింది. సినిమా చిత్రీకరణ భాగంగా ఇక్కడికి వచ్చిన నవ తారాగణానికి పల్లె ప్రజలు చూపించిన ప్రేమ అభిమానాలు వారిని ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఆ గ్రామానికి చెందిన కొండారెడ్డి పబ్లిక్ స్కూల్, ట్రాన్స్ పోర్టు అధినేత దాత బాణా వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో ఆయన తనయుడు ప్రొడ్యూసర్ బాణా సుశీంద్రనాథ్ రెడ్డి సారథ్యంలో ఈ సినిమా తెరపైకి ఎక్కు తోంది. సినిమా డైరెక్టర్ మనోజ్ కుమార్ నవ తారాగణం హీరోలు పృథ్వీ శెట్టి, ప్రశాంత్, కౌశిక్ హీరోయిన్ శ్రావణి ఈ సినిమాలో నటిస్తున్నారు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు,చిక్ మంగుళూరు,తెలంగాణలోని హైదరాబాద్ నగరం ఏపీలోని గుంటూరు,ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల్లో ఈ సినిమాలోని సన్నివేశాలను చిత్రీకరించినట్లు డైరెక్టర్ మనోజ్ తెలిపారు ఈ సినిమా చిత్రీకరణ చివరి దశలో ఉందని వచ్చే దసరా సినిమాను విడుదల చేస్తామని తెలిపారు

# చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### ముఖ్య అతిధిగా డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు



నందలూరు మేజర్ న్యూస్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైల్వే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు అధ్యక్షతన ఆదివారం నాడు స్థానిక గ్రంథాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో "భారతీయ న్యాయ సంహిత" పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా లయన్ మన్నెం రామమోహన్ మాట్లాడుతూ ఇంతకాలం న్యాయ వ్యవస్థలో కొనసాగిన ఐ.పి.సి గా ఉన్న పదము ఇక ఉండదని, ఈ జూలై 1 నుండి భారత పార్లమెంటులో జరిగిన చట్టం ను అనుసరించి భారతీయ న్యాయ సంహిత-2023 గా సెక్షన్లు ఉండబోతున్నాయని, చాలావరకు మార్పులు జరిగి క్రైమ్ రేట్ తగ్గించుట కొరకు శిక్షకాలం పెంచుతూ, అదే సమయంలో పెద్ద ఎత్తున జరిమానాలు పెంచడం వల్ల కేసులు కూడా త్వరితగతిన విచారణ పూర్తి అగుటకు, కాలపరిమితి విధించటం కూడా జరిగింది అని తెలియజేశారు. కావున ఈ చట్టాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అందుకొరకు ఈ యొక్క పుస్తకమును ఆవిష్కరించి ఇవాల్టి నుంచి నందలూరు గ్రంథాలయం లో ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావున ప్రతి ఒక్కరూ ఆ యొక్క పుస్తకాన్ని చదివి నూతన చట్టాలను అవగాహన చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణి యాదవ్, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడ పోతుల రాము, వాకర్ ఉప్పుశెట్టి సుధీర్, గంధం గంగాధర్,గుండు సురేష్, గాడి సునీల్ రెడ్డి, గండికోట కృష్ణ, అరిగెల బాలసుబ్రమణ్యం, ఇన్చార్జ్ లైబ్రేరియన్ రవి పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### 20 మందికి గాయాలు



నందలూరు మేజర్ న్యూస్ కడప - చెన్నై జాతీయ రహదారిలోని మూసివేసిన నందలూరు ఆల్విన్ కర్మాగారం సమీపంలో తిరుపతి నుండి జమ్మలమడుగు వెళ్తున్న ఏపీ 39 యు డబ్ల్యు 3222 ఆర్టీసీ బస్సును కడప నుండి చెన్నైకి వెళ్తున్న ఏపీ 39 యు వి 0342 లారీ ఢీకొనడంతో బస్సు కండక్టర్ తారక రాముడు (40)అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ మల్లెల ధనుంజయ లారీలో, బస్సు డ్రైవర్ రాజు బస్సులో ఇరుక్కుపోయారు. బస్సులో ఉన్న ఆరు మందికి తీవ్ర గాయాలు కాగా, మరో 14 మందికి స్వల్పగాయాలయ్యాయి. వారిని కడప, రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఇరుక్కుపోయిన వారిని కాపాడేందుకు పోలీసులు, స్థానికులు జెసిబిల సహాయంతో విశ్వ ప్రయత్నం చేసి ఎట్టకేలకు ఇద్దరినీ కాపాడి కడప రిమ్స్ కు తరలించారు. ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి స్థానిక ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. కడప చెన్నై రహదారిలో రెండు గంటలపాటు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, స్థానికులు, ఫైర్ ఇంజన్ సిబ్బంది గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తరలించారు.

# పశువులకు గర్బకోశ వ్యాధులు రాకుండా చర్యలు

### జాయింట్ డైరెక్టర్ శారదమ్మ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ పశువులకు గర్బకోశ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ కడప జిల్లా జాయింట్ డైరెక్టర్ శారదమ్మ సూచించారు. ఆదివారం పశు సంవర్ధక శాఖ కడప జిల్లా వారి ఆధ్వర్యంలో మండలంలోని కామనూరు గ్రామం నందు రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆదేశాల మేరకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. మండల పరిధిలోని కామనూరు గ్రామం పశువైద్య ఆసుపత్రిలో నిర్వహించిన ఈ పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సందర్శించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా కడపజిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో కలసి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు ఉచిత మందులను పంపిణి చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వైద్యులు పాల్గొన్నారు.

# అలరించిన నృత్య ప్రదర్శనలు



పులివెందుల రురల్ మేజర్ న్యూస్ వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామం లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. మాస్టర్ రాజా, శ్రీ రాజా కళా నిలయం, పులివెందుల వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదివో అల్లదివో శ్రీహరివాసము అంటూ సాగే ఈ పాటతో మొదలై రాధిక రాధిక రాధిక రాధిక ముందుక ఎనకక కిందికా మీదికా, సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ, రబ్బరు గాజులు రబ్బరు గాజులు రబ్బరు గాజులు తెచ్చానే, ఏ నైరే నైరే నాయి నైరే బాబా తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ రాజా, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలనా అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

# మిషనరీ ఆస్తులను కాపాడాలని క్రైస్తవుల వేడుకోలు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ఎస్ ఏ ఎల్ సి మిషనరీ ఆస్తులపై గత కొన్ని సంవత్సరాలుగా రియల్ టర్ల కన్ను పడిందని వాటి నుండి కాపాడాలని రైల్వేకోడూరులోని క్రైస్తవులు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్నపాలు చేసుకుంటున్నారు. 2014 నుండి క్రైస్తవ ఆస్తులను ఏదో ఒక రూపంలో నకిలీ రిజిస్ట్రేషన్లు చూపించి కొట్టేయాలని ఉద్దేశంతో కొంతమంది పన్నాగం పన్నారని పట్టణంలో భారీగా ప్రచారం సాగుతుంది. చర్చికి సమీపంలో ఉన్న మిషనరీ బంగ్లా పూర్తిస్థాయి లో పుల్లంపేట రిజిస్టర్ ఆఫీస్‌లో రెడ్ మార్కుతో ఉన్నదని కొంతమంది క్రైస్తవ ఆస్తులను కాపాడాలని సంఘ పెద్దలు తెలియజేశారు. అయితే సెంట్రల్ ఆఫీస్ నందు రెండు గ్రూపులు ఉండడంతో అసలైన ఆస్తుల వివరాలను తెలియజేయకుండానే పూర్తిస్థాయిలో ఎవరికి వారుగా యమునా తీరుగా మిషనరీ ఆస్తులను అమ్మడం ఏంటని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 2014 నుండి ఎప్పుడో ఆ ఆస్తులను కాజేయాలని ఉద్దేశంతో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి  జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకోగా వెంటనే వాటి జోలికి వెళ్లకుండా కొన్ని నిబంధనలను సూచించడంతో రియేల్ టర్లు ఒక్కసారిగా వెనక్కి వెళ్ళిపోయారు. అయితే ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అదే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది దురుద్దేశంతో ఏదో ఒక రూపంలో మిషనరీ ఆస్తులను తక్కువ నగదుతో కాజేయాలనే ఉద్దేశంతో తహతహ లాడుతున్నారని సంఘ సభ్యులు బహిరంగంగా తెలియజేశారు. ముఖ్యంగా మిషనరీ ఆస్తులను కొన్ని తీర్మానాలు చేసి ఉన్నా రని అయితే కొంతమంది సంఘ పెద్దలు రాపూరు, గూడూరు ప్రాంతాలలో బోగస్ రిజిస్ట్రేషన్స్ సృష్టించి నగదు సొమ్ము చేసుకోవాలని దురుద్దేశంతో రియాల్ టర్లతో కుమ్మక్కయ్యారని దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకొని చర్చి ఆస్తులను కాపాడాలని ప్రస్తుత చర్చి సంఘ పెద్దలు వేడుకుంటున్నారు. ఇటీవల స్థానిక చర్చి సంఘ పెద్దలు నూతనంగా ఎన్నికైన టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృష్టికి చర్చి ఆస్తుల విషయం చర్చించగా ఎటువంటి అనుమానాలు వద్దని తప్పక అండగా ఉంటామని వారు అభయ మిచ్చినట్టు సంఘస్తు సభ్యులు తెలిపారు.

# నేషనల్ మజ్దూర్ అసోసియేషన్‌లోకి వలసలు

### యూనియన్‌లోకి ఆహ్వానించిన గౌరవాధ్యక్షుడు తూగుట్ల



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల ఏ.పీ. పీ.టి .డి నేషనల్ మద్దూర్ అసోసియేషన్‌లోకి పులివెందుల వైయస్సార్ అసోసియేషన్ నాయకులు 22 మంది చేరారు. అసోసియేషన్‌లోకి చేరిన నాయకులకు నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవా ధ్యక్షులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, స్టేట్ ప్రెసిడెంట్ శివారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిఎస్ఎన్‌రావు యూనియన్‌లో చేరిన జీవి రమణ, బిఆర్ ఆంజ నేయులు, వై బాబు, కుమార్, టి ఎస్ నారాయణ, ఎంవి రమణ, సురేష్ బాబు, ఉమామహేశ్వర్‌రెడ్డి, వైయస్ వాసు, ఎస్ ఆర్ రెడ్డికి పూలమాలలు వేసి అసోసియేషన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్టీసీ బస్టాం డ్ సమీపంలో ఉన్న మహాలక్ష్మి దేవి కళ్యాణమండపంలో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తూగుట్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఏమైనా ఉంటే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్క రింప చేసేందుకు కృషి చేస్తానన్నారు. వైయస్సార్ అసోసియేషన్‌లో ఉండేవారు నేషనల్ మజ్దూర్ అసోసియేషన్‌లో చేరడం అభినందనీయ మన్నారు. మీరూ ఎలాంటి సమస్యలు లేకుండా సక్రమంగా ఉద్యోగాలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మీకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందన్నారు. అసోసియేషన్ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయన్నారు. కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, మహిళా కండక్టర్లు, మెకానికులు పాల్గొన్నారు.

# హేళన చేసిన వారికి నారాలోకేష్‌బాబు గెలుపు చెంపపెట్టు లాంటిది-అభినేత్ర

ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: సిఎం చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ ను ప్రత్యర్థులు కమెడియన్‌గా ఆయనను ఫోకస్ చేసే ప్రయత్నం చేసేవారు అయితే ఇపుడు రోజులు మారిపోయాయి ఆయన వ్యవహారశైలి సంపూర్ణంగా మారిపోయిందనీ అంతెందుకు 2014 - 2019మధ్య కాలంలో ఆయన మంత్రిగా పనిచేసిన సందర్భంలో విపక్షాల ప్రశ్నలకు ధీటుగా సమాధానం ఇవ్వడం జరిగిందని గణాంకాలతో సహా సోదాహరణంగా అపుడు మండలిలో లోకేష్ అనర్గల ప్రసంగానికి మండలిలో సీనియర్లు అభినందించిన సందర్భాలు ఉన్నాయి హేళన చేసిన వారందరికీ నారా లోకేష్ గెలుపు చెంపపెట్టు లాంటిదని సిబి ఎన్ సేవా ట్రస్ట్ ఉమ్మడి కడప జిల్లా నాయకులు జి అభినేత్రి తెలిపారు ఇక ఇపుడు లోకేష్ భారీ విజయం సాధించాక మంగళగిరిలో తన స్థానాన్ని పదిలపరచుకునే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు ఏ ప్రజలు అయితే తనకు భారీ మెజార్టీ ఇచ్చారో వారి కోసం అహరహం శ్రమించి పనిచేయాలని లోకేష్ భావించి అందుకు అపుడే అంకురార్పణ చేసేసారు దాని పేరే ప్రజాదర్బార్ కొద్దిరోజులుగా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభిస్తోంది ప్రజల సమస్యలను సావధానంగా వినడమే గాక అప్పటికప్పుడే ఆయా సమస్యల పరిష్కారానికి అధికారుల ద్వారా చర్యలు చేపట్టడం ప్రజల్లో భరోసా కల్పిస్తోందనీ అంతే కాదు సమస్యలు విన్న వించేందుకు వచ్చే ప్రజలకోసం ఆ ప్రాంతంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని కూడా లోకేష భావిస్తుండడం కార్యకర్తల హృదయాలలో చెదరిపోని ముద్రగా నిలుస్తుంది అన్నారు టీడీపీ యువ నాయకుడు విద్యాశాఖ ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గ్రాఫ్ ఈ నిర్ణయంతో పెరిగిందన్న వ్యాఖ్యలు బహు స్పష్టంగా జనావాసాల మధ్య వినవస్తున్నాయి ప్రజలతో మమేకం కావడం ఆయనకు మంచి ఇమేజ్‌ను తెచ్చి పెడుతుందన్నారు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉండవల్లిలోని తన నివాసంలో ప్రజాదర్బార్ ప్రారంభించారనీ ప్రస్తుతంతన సొంత నియోజకవర్గం మంగళగిరి వరకే దీనిని పరిమితం చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో జిల్లాల వారీగా కూడా ప్రజాదర్బార్ నిర్వహణకు ప్రణాళికలు రచించుతున్నారని ఈ దర్బార్ లో కొన్ని సంవత్సరాలుగా తీరని సమస్యలు కొన్ని ఉంటే మరికొన్ని మాత్రం వ్యక్తిగతంగా సంబంధించినవి కూడా ఉన్టు న్నారు ప్రజల నుంచి వస్తున్న సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకున్నారని సమస్యల పరిష్కారానికి సంబంధించి ఎప్పటికప్పుడు



అప్‌డేట్‌లను కూడా సేకరిస్తుండడం జరుగుతుందని సమస్యలు సంబంధిత అధికారులతో మాట్లాడే బాధ్యతలను ముఖ్య అధికారులకు అప్పగించి బాధితుల్లో భరోసా ఇవ్వడం మంగళగిరి వ్యాప్తంగా సమస్య చెప్పుకొంటే పరిష్కారం అవుతుందన్న ప్రజల్లో భరోసా కల్పించడం జరుగుతుందని అభినేత్ర తెలిపారు పార్టీ ఆవిర్భావం నుండి తమ కుటుంబం తెలుగుదేశం వెంటనే నడిచిందని ఉమ్మడి కడప జిల్లాలో జిల్లా కార్యదర్శిగా కూడా బాధ్యతలు నిర్వహించడం జరిగిందని అలాగే తేనె యువతలో పనిచేయడం జరిగిందని సి బి ఎన్ సేవా ట్రస్ట్ ద్వారా నిత్యం క్రమశిక్షణకు మారుపేరైన చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ని ఆదర్శంగా తీసుకొని పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ నారా లోకేష్ నేతృత్వంలో కొనసాగుతున్నానని పార్టీ తనకు తను చేసిన సేవలను గుర్తించి ఏ బాధ్యతను అప్పగించిన పార్టీకే ఉన్ని తెచ్చే విధంగా అంకితభావంతో పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుగుదేశం ప్రభుత్వం సామాన్య కార్యకర్తలకి మంత్రి పదవులు ఇచ్చిన గొప్ప నాయకత్వం ఉన్న పార్టీ అని అలాగే తన సేవలను కూడా గుర్తిస్తుందని ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి తెలుగు యువత నాయకులు సిబిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ జి .అభినేత్ర ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :జమ్మలమడుగు పట్టణంతోపాటు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో డయేరియా, జ్వరాలు ప్రభలుతున్న నేపథ్యంలో వైద్య అధికారులు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా జమ్మలమడుగు పట్టణంతోపాటు మండలంలోని గ్రామాలలో డయేరియా, జ్వరాలు ప్రభు లే ప్రమాదం ఉంది కనుక జమ్మలమడుగు వైద్యాధికారులు గ్రామాలతో పాటు, పట్టణంలోని వార్డులలో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలలో డయేరియా పట్ల, విష పూరిత జ్వరాల పట్ల అవగాహన కల్పించాలనివిజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణంలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో, ప్రైవేట్ వసతి గృహాలలో, వైద్యాధికారులు తనిఖీలు చేసి డయేరియాపై, విష జ్వరాలపై అవగాహన కల్పించడమే కాకుండా, మెడికల్ క్యాంపులో నిర్వహించడం తో కొంతమేర డయేరియాను, విష జ్వరాలను వ్యాప్తికాకుండా అరికట్టగలమని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు నాగేంద్ర భాష పాల్గొన్నారు.

# చెత్త వేయవద్దు... అనారోగ్యాన్ని తెచ్చుకోవద్దు..

### పంతగాని నరసింహ ప్రసాద్



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : చెత్త ఎక్కడంటే అక్కడ వేయవద్దని అనారోగ్యాన్ని కోరుకోవద్దని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ ప్రత్యేకంగా ప్రజల్లో చిన్న అవగాహన కార్యక్రమాన్ని రైల్వే కోడూరు పట్టణంలోని పంచాయతీ కార్యాలయం వద్ద వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం పట్ల ఆయన పలు రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాలల్లో పలు రకాల వ్యాధులకు తొక్కటి మందులు లభించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు చెత్త ఎక్కడంటే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలని ఆయన ప్రజలకు ఉదహరించారు. ముఖ్యంగా చెత్త ఎక్కడంటే అక్కడ వేస్తే పలు రకాల జబ్బులకు ప్రజలు గురి అవుతారని అదేవిధంగా పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యానికి మంచిదని ఆయన సూచించారు. ఇప్పటికే వర్షాలు మొదలై వీధుల్లో చిత్తడి చిత్తడిగా కనిపిస్తున్నాయని వీటన్నిటి పట్ల ప్రజలు అవగాహనతో మసులుకోవాలని అదే విధంగా పంచాయతీ సిబ్బందికి కూడా ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పంతగాని అన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు వచ్చిన వారందరికీ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో సూరి ప్రకాష్ నాయుడు, చిగురుపాటి శంకర, బుడుగుంటపల్లి కి చెందిన యువకులు, కస్తూరి దినేష్ నాయుడు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలి

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకాంక్ష



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రపంచానికి ముక్తిమార్గం చూపిన జీసస్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖంగా జీవించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆకాంక్షించారు. 31వ వార్డు ఇంచార్జ్ తమ్మిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని కురవంక నందు గల ఎమ్మాన్యువల్ మినిస్టర్స్ చర్చి నందు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరికీ ఆచరణీయమన్నారు. తమ్మిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో చర్చి నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం,అందులో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం తమ్మిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా విజయం సాధిస్తే అన్నదానం చేస్తానని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. తమ ప్రార్థనల మేరకు ఎమ్మెల్యేగా జహా ఘనవిజయం సాధించారని, పురస్కరించుకొని కురవంక చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,గంగారపు రామ్మూర్తి నాయుడు,రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,నాగూర్ వలి,జెసిబి వేణు,బీసీ రామకృష్ణ,చర్చి పాస్టర్ అనూషా,కో-ఆర్డినేటర్లు రమణ (బాబు),సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఔదార్యం

### - నిరుపేద మహిళ కుటుంబ పోషణకు సహకారం



మదనపల్లె, మేజర్‌న్యూస్: మనం బ్రతకడంతోపాటు మన చుట్టూ వున్నా వాళ్ల బ్రతకాలనే ఆలోచన గొప్పగా వుంటుంది,మనమంతా అనే ఆలోచన చేసి పలువురికి సాయం చేసే గొప్ప వ్యక్తి కరాటే గ్రాండ్ మాస్టర్,మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ను ఆదర్శంగా తీసుకోవాలని వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లె టౌన్ కోటబడి వద్ద నిరుపేద మహిళకు చిన్నపాటి చిల్లర దుకాణం ఏర్పాటు చేయించిన డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ను వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్,టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి,లెక్చరర్ శ్రీనివాసులు ,కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఇందులో భాగంగా కరాటే సురేష్ మాస్టర్,చిన్నారి కరాటే విద్యార్థి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి నిరుపేద మహిళ ఈశ్వరమ్మ తన కుటుంబ పోషణ కోసం ఏర్పాటు చేసిన చిల్లర దుకాణాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి చెందిన పి.ఈశ్వరమ్మ (55) జీవనోపాధి కోసం మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏ.ఆర్ సురేష్ చేయూత నివ్వడం గొప్ప విషయని కితాబునిచ్చారు. తనకు వున్నంతలో పేదల అభ్యున్నతికి పాటుపడే సేవా దృక్పథం కలిగిన డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మరిన్ని సేవలు చేయడానికి భగవంతుడు సకల సంపదలతోపాటు నిండునూరేళ్ళు ఆయురారోగ్యలు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఆనంతరం సురేష్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం ద్వారానే సంతృప్తి అని నమ్మి, సామాజిక బాధ్యతగా తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ కార్యదర్శి ఎం.మణి సాయి, ఇన్‌స్పెక్టర్ టి.మహేశ్వర్, మిస్బా, బ్లాక్ బెల్ట్స్ ముజీబ్,కరాటే ఇన్స్ట్రక్టర్లు, కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు,పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.